క్లుప్తంగా

'ఆర్టీసీ'ని ఆదరించాలి



మాట్లాడుతున్న ఆర్టీసీ రీజనల్ మేనేజర్ వెంకన్న

సత్తుపల్లిటౌన్: ఆర్టీసీ బస్సులను ఆదరించాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ చెరుకుపల్లి వెంకన్న అన్నారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపోను బుధవారం ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఖమ్మం రీజియన్ గత నెలలో రూ.67 లక్షలు లాభాలను ఆర్జించిందని, అయితే కొత్తగూడెం మినహా మిగతా ఐదు డిపోలు లాభాల్లో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ జీఎస్ పవిత్ర, డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్లు విజయశ్రీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులపై దాడులు ఆపాలి



వినతిపత్రం అందజేస్తున్న ప్రజాపంథా నాయకులు

కల్లూరు: సర్వే చేసిన పోడుభూములలో సాగు చేస్తున్న రైతులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని ఎసీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకులు గంటా శ్రీణ, బీరెల్లి లాజరు అన్నారు. బుధవారం సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆర్‌డీ కార్యాలయంలో డీఏఓకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, లక్ష్మి, నాగేశ్వరరావు, రంగమ్మ, వరలక్ష్మి, ఆదినారాయణ, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యవస్థలు విధ్వంసం

కారేపల్లి: దేశంలోని అత్యంత కీలకమైన రాజ్యాంగ వ్యవస్థలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం క్రమపద్ధతిలో ధ్వంసం చేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుగ్గి కృష్ణ అన్నారు. బుధవారం కారేపల్లి మండలం పాటిమీదిగుంపు గ్రామంలో మాజీ సర్పంచ్ కరపటి రాములు 9వ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ధరావత్ సైదులు నాయక్, నరేందర్, రామారావు, రాంబాబు, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, బుజ్జీరావు తదితరులు పాల్గొన్నారు.

'అన్నం' సేవలు ప్రశంసనీయం

మధిర: గత కొన్ని సంవత్సరాలుగా అనాథ మృతులకు అంత్యక్రియలు చేస్తున్న అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీనివాసరావు సేవలు ప్రశంసనీయమని ఖమ్మం రైల్వే ఎస్సై భాస్కర్‌రావు తెలిపారు. బుధవారం ఆయనను మధిర రైల్వే అవుట్ పోస్ట్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ.. సమాజ సేవకుడు అన్నం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేపట్టాన్నారు. ఆశ్రమానికి రెండు క్వింటాళ్ల సన్నబియ్యాన్ని విరాళంగా అందించారు. కార్యక్రమంలో మధిర రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎస్ వేణుగోపాల్ రెడ్డి, సమాజ సేవకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పెన్షన్ పెంపుపై దివ్యాంగుల సంబురాలు



సంబురాలు జరుపుకుంటున్న దివ్యాంగులు

తల్లాడ: సీఎం కేసీఆర్ దివ్యాంగుల పింఛన్‌కు రూ.4116కు పెంచుతున్నట్లు ప్రకటించడంపై బుధవారం మధిరలని దివ్యాంగులు సంబురాలు జరుపుకున్నారు. బ్యాంకుల వద్ద దివ్యాంగులు పెన్షన్ తీసుకుని హర్షం వ్యక్తం చేశారు. దీంతో సీఎం కేసీఆర్, కేటీఆర్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం తల్లాడ మండల అధ్యక్షుడు మోదుగు కృష్ణ, ఉపాధ్యక్షుడు రవి, రవిబాబు, క్రిష్ణ, కుమారి, సీతమ్మ, రాణి, నాగమణి, బారతి, శివ, సుందర్‌రావు పాల్గొన్నారు.

ఉద్యమకారుడికి మద్దతు ఇవ్వండి

మధిర: ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న మధిరలో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తనకు మధిర బీఆర్ఎస్ టికెట్ కేటాయించాలని చేపడుతున్న ఉద్యమానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు బొమ్మెర రామ్మూర్తి కోరారు. దీనిలో భాగంగా బుధవారం మధిర కోర్టు వద్ద న్యాయవాదులను కలిసి తన న్యాయమైన డిమాండ్‌ను వారికి వివరించారు. మూడు పార్టీలు మారి, మూడు జెండాలు మార్చి, మూడుసార్లు ఓడిపోయి, మూడు వర్గాలకు తీవ్ర అన్యాయం చేసిన వ్యక్తికి మళ్లీ టికెట్ ఏ విధంగా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. మీరు ఆశీర్వదించి తనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జయహో భారత్

- పెల్లుబికిన ఆనందం
- కేరింతలు కొట్టిన విద్యార్థులు
- టీవీలకు అతుక్కొని ఉత్కంఠగా వీక్షణం





సత్తుపల్లి: పాఠశాలలో జాతీయ జెండాలతో నినాదాలు చేస్తున్న విద్యార్థులు

సత్తుపల్లిటౌన్: ప్రపంచ దేశాలకు ధీటుగా భారత శాస్త్రవేత్తల శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన కృషితో చంద్రయాన్–3 ల్యాండర్ చందమామపై అడుగు పెట్టడంతో విజయవంతమైంది. ఈ చారిత్రక క్షణాలను సత్తుపల్లిలో విద్యార్థులకు టీవీలకు అతుక్కుపోయి మరీ ఆసక్తిగా తిలకించి సంబుర పడ్డారు. చంద్రయాన్–3 విజయవంతం కావటంతో ఆనందంతో పిల్లలు, యువత కేరింతలు కొట్టారు. జాయతీ జెండాలు చేబూని పట్టణంలో జైభారత్ అంటూ నినాదాలు చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలను అభినందిస్తూ జేజేలు పలికారు. అద్భుత దృశ్యం ఆవిష్కృతమైన అపురూపఘటాన్ని తిలకించినవారంతా ఆనంద డోలికల్లో మునిగిపోయారు. మహోన్నత సాంకేతిక పరిజ్ఞానం భారత దేశ సొంతమైందని.. ప్రపంచమంతా భారత్‌వైపు చూస్తుందని.. యువత, విద్యార్థులు సంతోషంతో పులకరించిపోయారు.

రెప్పవేకుండా చూశా..



చంద్రయన్–3 చందమామపై అడుగుపెట్టే క్షణాన్ని ఉత్కంఠగా రెప్పవేయకుండా చూశా. మన శాస్త్రవేత్తలు శాస్త్ర పరిజ్ఞానంలో భారతీయుల సత్తాచాటారు. టీవీలో చూసిన క్షణాలు సంతోషం కలిగించాయి.

– పి.శ్రీలక్ష్మి, 10వ తరగతి, జెడ్పీహెచ్ఎస్, సత్తుపల్లి

ఆనందం మరువలేనిది..



చంద్రయాన్–3 విజయవంతంగా చందమామపై అడుగుపెట్టే క్షణాలను ప్రత్యక్షంగా చూసిన ఆనందాన్ని నేనెప్పుడు మరువలేను. అగ్రదేశాలు సైతం సాధించలేని విజయాన్ని మన శాస్త్రవేత్తలు చేసి నిరూపించారు.

– పి.లలిత, 10వ తరగతి, జెడ్పీహెచ్ఎస్, సత్తుపల్లి

స్నేహితులతో కలిసి చూశా..



జాబిల్లిపై విక్రమ్ ల్యాండర్ అడుగుపెట్టే క్షణాన్ని ఎంతో ఉత్కంఠతతో స్నేహితులతో కలిసి టీవీలో చూశా. ఈ విజయం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది. స్నేహితులందరం కలిసి సంబురాలు చేసుకున్నాం.

– ఎస్.సురేంద్ర, 10వ తరగతి, జెడ్పీహెచ్ఎస్, సత్తుపల్లి

క్షణం.. క్షణం.. ఆసక్తిగా..



చందమామపై చంద్రయాన్–3 ఎప్పుడు అడుగుపెడుతుందోనని క్షణం.. క్షణం ఆసక్తిగా చూశా. 140 కోట్ల భారతీయులు సగర్వంగా తలెత్తుకునే క్షణాలివి. ఈ విజయం దేశ ప్రజలందరికీ గొప్ప పండుగలాంటిది.

– టి.వినయ్‌కృష్ణ, 10వ తరగతి, బాలుర హైస్కూల్, సత్తుపల్లి

ఇస్రో శాస్త్రవేత్తలకు సెల్యూట్..



అంతరిక్ష పరిశోధనల్లో ప్రపంచ దేశాలలో భారత్‌కు తిరుగులేదని నిరూపించింది. దేశ ప్రజల కలసాకారమైంది. ఆనందంతో ఉప్పొంగిపోయా.. ఇస్రో శాస్త్రవేత్తలకు సెల్యూట్.. ఈ విజయంతో మన దేశ త్రివర్ణ పతాకం జాబిల్లిపై రెపరెపలాడింది.

– ఐ.ప్రవల్లిక, జెడ్పీజీహెచ్ఎస్, సత్తుపల్లి

శాస్త్రవేత్తల కృషి వెలకట్టలేనిది



మధిర: ఇస్రో అక్షరమాలలో ఉన్న విద్యార్థులు



ఎర్రుపాలెం: బనిగండ్లపాడు పాఠశాలలో..

మధిర/ఎర్రుపాలెం/చింతకాని: భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్–3 బుధవారం సాయంత్రం అనుకున్న లక్ష్యంగా చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మధిర పట్టణానికి చెందిన భరత్ విద్యాసంస్థల అధినేతలు శీలం వెంకటరెడ్డి, విద్యాలత దంపతుల ఆధ్వర్యంలో భరత్ స్కూల్ విద్యార్థులు భారత ఇస్రో టీంకు ఇస్రో అక్షరమాలతో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ.. మన శాస్త్రవేత్తల కృషి వెలకట్టలేనిదన్నారు. అదే విధంగా ఎర్రుపాలెంలోని బనిగండ్లపాడు బీసీ కాలనీలోని పాఠశాల హెచ్ఎం జంగా గురునాథరెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. చింతకాని మండలంలోని లచ్చగూడెం కేజీబీవీలో ఏర్పాటు చేసిన స్క్రీన్లపై విద్యార్థులు వీక్షించారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, రవీందర్ రెడ్డి, ఉమా, స్రవంతి, నాగరాజు, అజీమ్, పాషా, గణేష్, త్రివేణి, స్నేహిత పాల్గొన్నారు.

సత్తుపల్లి/తల్లాడ/పెనుబల్లి: చంద్రయాన్–3 విజయవంతం కావటంతో సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి, తల్లాడ, పెనుబల్లి మండలాల ప్రజలు సంబురాలు జరుపుకున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు సెల్యూట్ చెప్పారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, జెడ్పీటీసీ ప్రమీల, ఎంఈఓ దామోదరప్రసాద్, రైతు బంధు మండల సమన్వయ సమితి అధ్యక్షులు డి.వెంకట్‌లాల్, వైరా ఎఎంసీ వైస్ చైర్మన్ డి.భద్రరాజు, నాయకులు వెంకటరామారావు, వీరమోహన్‌రెడ్డి, మిట్టపల్లి నరేంద్ర, మదన్, బొర్రా కోటేశ్వరరావు, మందడపు అశోక్‌కుమార్, వంగా నిరంజన్, వేముల సురేష్, ఎస్‌కె బాజీ, చలమాల నరసింహారావు, అనుమోలు సాంబశివరావు, బాషా, కిరణ్ ఉన్నారు.



చింతకాని: లచ్చగూడెం కేజీబీవీలో..



పెనుబల్లి: వియంబంజర్ రింగ్‌సెంటర్‌లో.. సంబురాలు జరుపుకుంటున్న నాయకలు

ఓపెన్ స్కూల్ పోస్టర్ల ఆవిష్కరణ



వైరా: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్, తదితరులు

వైరా/కల్లూరు: ఓపెన్ స్కూల్ కొత్త అడ్మిషన్ల డ్రైవ్‌కు సంబంధించిన పోస్టర్లను బుధవారం వైరాలో ఎమ్మెల్యే లావుడియా రాములునాయక్, కల్లూరు తహసీల్దార్ బాబ్జిప్రసాద్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు ..మాట్లాడుతూ పది, ఇంటర్‌లో చదువు మాని వేసిన వారు తిరిగి చదువుకోవడానికి ఓపెన్ స్కూల్ సరైన వేదిక అన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఓపెన్ స్కూల్ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు, తాగూర్ పాఠశాల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, వైరా ఎంపీఐ శంకర్ నాయక్, ఎంపీడీఓ కరుణాకర్, ఎంఈఓ కె వెంకటేశ్వర్లు, ఎంపీపీ పావని, జెడ్పీటీసీ కనకదుర్గ, మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, చింతనిప్పు కృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్‌కే ఇస్మాయిల్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులు మోసపోవద్దు..

సత్తుపల్లిరూరల్: కొత్తగూడెం ఏరియాలోని నిరుద్యోగులకు, సమీప పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుద్యోగ యువతకు కాంట్రాక్ట్ కార్మికులుగా ఉద్యోగాలు ఇప్పిస్తామని కొందరు దళారులు రుసుము తీసుకొని అబద్ధ ప్రచారంతో నిరుద్యోగ యువతను తప్పుడు అసత్య ప్రచారాలతో మోసం చేస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం దృష్టికి వచ్చిందని.. అటువంటి అసత్య ప్రచారాలను, ప్రలోభాలను నమ్మి మోసపోవద్దని కొత్తగూడెం జనరల్ మేనేజర్ షాలెం రాజు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అటువంటి అసత్య ప్రచారాలు ఏమైనా తెలిసినట్లైతే సంబంధిత ఆధారాలతో కొత్తగూడెం ఏరియా సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకొస్తే ఆ దళారులలో సింగరేణి ఉద్యోగులు ఉన్నట్లైతే వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కేజీబీవీ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలి

కారేపల్లి: కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందిలను క్రమబద్ధీకరించాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎస్.విజయ్, శ్యామ్‌సుందర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కారేపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో కేజీబీవీ సమస్యలపై పోస్టు కార్డు ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీలో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బంది పోస్టు కార్డులో తమ సమస్యలను రాసి సీఎం కేసీఆర్‌కు పోస్టు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు సుందర్, వై.పద్మ, సుధాకర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

వైరా: గిరిజన మహిళపై దాడులకు పాల్పడిన పోలీసులు, ఎస్సైపై కఠిన చర్యలు తీసుకోవాలని పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లలిత, ఝాన్సీలక్ష్మి అన్నారు. పీవోడబ్ల్యూ వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వైరాలో ధర్నా నిర్వహించి రింగ్ రోడ్డు సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో వైరా డివిజన్ అధ్యక్షురాలు మోదుగు లాలమ్మ, నీల, తారకమ్మ, సుభద్ర, స్వప్న, నాగేంద్ర, మరియమ్మ పాల్గొన్నారు

వాసవి గణపతి ఉత్సవాలకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఉత్సవకమిటీ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీకోదండ రామాలయం ప్రాంగణంలో వాసవీక్లబ్ గ్రేటర్, ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాలకు బుధవారం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుండు ఉమామహేశ్వరరావు భూమి పూజ నిర్వహించారు. అనంతరం మహిళలు సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు వందనపు సత్యనారాయణ, వాసవీక్లబ్ అధ్యక్షుడు కృష్ణప్రసాద్, లక్ష్మీనారాయణ, వనమా వాసు, గాంధీ, కొత్తూరు ఉమామహేశ్వరరావు, సోమిశెట్టి శ్రీధర్, గంగిశెట్టి జగదీష్, పోలిశెట్టి శివకుమార్, నవ్యశ్రీను, అంకమరాజు, సతీష్, పురుషోత్తం, ప్రసాద్, నరేష్ పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థులకు శిక్షణ

సత్తుపల్లిరూరల్: స్థానిక మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ 2వ, 4వ సంవత్సరం విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన 'మైయాన్‌క్రిష్ వెంచర్స్ 'ప్రైవేట్ లిమిటెడ్ వారిచే నిర్మాణ రంగంలో ఉపయోగించే ఆటో క్యాడ్ అనే సాఫ్ట్‌వేర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ ప్రారంభించారు. పదిరోజుల పాటు జరిగే వర్క్‌షాప్‌లో విద్యార్థులకు కనస్ట్రక్షన్, ఆర్‌అండ్‌బీ విభాగంలో ఆధునిక టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ ద్వారా నమూనాలను గీచే విధానాన్ని నేర్పించటం జరుగుందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, సివిల్ ఇంజనీరింగ్ అధిపతి డాక్టర్ ఎల్.సాయి ఇంద్రసేనారెడ్డి, ఐ.క్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి.రామచంద్రారావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుద్ధ్యాన్ని పాటించాలి

చింతకాని: వర్షాకాల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ప్రతి ఒక్కరూ సంపూర్ణ పారిశుద్ధ్యాన్ని పాటించాలని డీఎల్‌పీఓ రావూరి పుల్లారావు తెలిపారు. మండలంలోని రేపల్లెవాడ గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళి, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

వైరా: స్థానిక ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం పాత బస్టాండ్ సెంటర్ నుంచి బస్టాండ్ వైపు పోతున్న ఓ కారును వెనక నుంచి ద్విచక్రవాహనం పై వెళ్తున్న లక్ష్మణ్ అనే వ్యక్తి ఢీకొట్టగా తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు.

విరిగిన విద్యుత్ స్తంభాలు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలోని విద్యుత్ స్తంభాలపై బుధవారం సాయంత్రం వీచిన గాలిదుమారానికి చెట్టు విరిగి పడటంతో మూడు విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. విద్యుత్ తీగలు తెగిపోయాయి. దీంతో ప్రభుత్వాస్పత్రికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ మరమ్మతులు చేపట్టి పున:రుద్ధరించారు.

గొర్రెల పంపిణీ

బోనకల్: మండలంలోని చిరునోముల గ్రామంలో రెండో విడత యాదవ సోదరులకు సర్పంచ్ ములకారపు రవి, పశువైద్యాధికారి వై.అన్వేష్ 12 మంది లబ్ధిదారులకు 252 గొర్రెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి లక్ష్మణ్, చిర్రా తిరపయ్య, సాయన్న, నారాయణ, తెల్లబోయిన లింగయ్య, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీమా నగదు అందజేత

ఎర్రుపాలెం: మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన రాజుపాలెం సొసైటీ రైతు తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి ఇటీవల మృతి చెందాడు. ఈయన పేరిట సొసైటీలో గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించారు. ఈయన మృతితో మంజూరైన బీమా నగదు రూ.50వేల మంజూరయ్యాయి. ఈ నగదును బుధవారం మండలకేంద్రంలోని డీసీసీబీ కార్యాలయంలో మృతుని భార్య పద్మావతికి బ్యాంకు మేనేజర్ మగినం వీరభద్రం, సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సూపర్‌వైజర్ మహేష్, సీఈటీ బొగ్గుల శివారెడ్డి, కుంపటి శ్రీనివాసరావు, తల్లపురెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కన్నయ్య, తదితరులున్నారు.

ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలి

చింతకాని: దివ్యాంగ పిల్లలు ఫిజియోథెరపీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఫిజియోథెరపీ వైద్యురాలు వల్లూరి వసంత తెలిపారు. మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ సహకారంతో మండల విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో ప్రత్యేక అవసరాలు కల్గిన దివ్యాంగ పిల్లలకు బుధవారం ఫిజియోథెరపీ వైద్యసేవలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు కేఎస్ కృష్ణారావు, భూక్యా దస్లీ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, భవిత కేంద్రం సంరక్షురాలు అరికొట్ల లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి ల్యాప్‌టాప్ వితరణ



విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేస్తున్న జెడ్పీటీసీ అజయ్‌కుమార్

కల్లూరు రూరల్: మండలంలోని పోచవరానికి చెందిన కంచపోగు నాగరాజు అనే నిరుపేద విద్యార్థి వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ విభాగంలో పీహెచ్‌డీ సీటు సాధించాడు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు కట్టా అజయ్‌కుమార్ బుధవారం రూ.50వేల విలువైన ల్యాప్‌ట్యాప్‌ను ఆ విద్యార్థికి అందించారు. ఈ సందర్భంగా కట్టా మాట్లాడుతూ.. నాగరాజుతో పాటు మంచిగా చదువుకునే నిరుపేద విద్యార్థులకు తమ వంతు సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నపూర్ణ, బీఆర్ఎస్ నాయకులు సురేష్, వీర రాఘవరావు, ఏసు, వంశీ, సతీష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేధర్‌నాయక్

కారేపల్లి: రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని గోవా రాష్ట్రం సాలిగ్రాం ఎమ్మెల్యే కేదర్‌నాయక్ అన్నారు. బుధవారం కారేపల్లిలో ప్రవాసీ ఎమ్మెల్యే యోజన కార్యక్రమంలో భాగంగా కేధరనాయక్ పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కారేపల్లిలోని కొమరంభీం సెంటర్‌లో బీజేపీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పంచపాండవుల మినీఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను రాష్ట్రప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు. దేశం కోసం, ధర్మం కోసం బీజేపీ పని చేస్తుందని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు బీజేపీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. ప్రజలు బీజేపీని ఆదరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యామ్ రాథోడ్, నాయకులు తురక నారాయణ, ధనసరి శ్రీను, భూక్యా సుజాత, నెల్లూరు కోటేశ్వరరావు, కల్తి రాంప్రసాద్, నాయక్, మోహన్‌నాయక్, అరుణ, నాగేశ్వరరావు, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వేంసూరు: కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఆవాస యోజన, ఫసల్ బీమా వంటి అనేక పథకాలను తెలంగాణా ప్రజానీకనికి అందకుండా కేసీఆర్ అడ్డుకుంటున్నారని అస్సాం ఎమ్మెల్యే రామకృష్ణగోస్ అన్నారు. బుధవారం బీజేపీ నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలోపార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, నియోజకవర్గ కన్వీనర్ బాస్కర్ల వీరంరాజు, మండల అధ్యక్షులు పర్సారాంబాబు, బాలకృష్ణరెడ్డి, మట్టా ప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి, మావూరి రఘునాథరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ హైమావతి

సత్తుపల్లిరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొడ్డా హైమావతి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులతో పాటు కొద్దిమంది సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులే అక్కడ దర్శనమిచ్చారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించకుండా అధికారులు తమ ప్రగతి నివేదికలను చదువుకుంటూ వెళ్లిపోయారే తప్పా ఏ ఒక్కరు ప్రశ్నించకపోవడం గమనార్హం. ఈ సమావేశంలో ఎంపీడీఓ జయరాం, జెడ్పీటీసీ సభ్యుడు కూసంపూడి రామారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా..

వేంసూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన వేంసూరు మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. సర్వసభ్య సమావేశానికి పలువురు ప్రజాప్రతినిధులు డుమ్మాకొట్టారు. వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేధికలను తూతూ మంత్రంగా చదివి వినిపించారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజాసమస్యలపై ప్రస్తావన లేకుండనే, ఊకదంపుడు ఉపన్యాసలతో సమావేశం ముగించారు.

విద్యార్థుల ఉత్తమ ప్రతిభ..

మధిర: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న కోలా పుల్లమ్మ సీపీజీఈటీ పోటీ పరీక్షల్లో అర్థశాస్త్రం సబ్జెక్టులో 66వ ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభను చాటుకుంది. ఈ విద్యార్థిని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ఏడాది బీఏ తృతీయ సంవత్సరం పూర్తి చేసింది. ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన పీజీ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అర్థశాస్త్ర విభాగంలో రాష్ట్రస్థాయిలో 66వ ర్యాంకు సాధించింది. అదేవిధంగా ఇటీవల ప్రకటించిన కళాశాల ఫలితాల్లో 8.32 స్కోర్‌తో బీఏ గ్రూప్‌లో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం పుల్లమ్మను సన్మానించారు. అర్థశాస్త్ర విభాగం నుంచి పుల్లమ్మకు ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. విద్యార్థినిని అభినందించిన వారిలో కళాశాల ప్రిన్సిపల్ ఎఎల్ఎస్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ రవి, అర్థశాస్త్ర అధ్యాపకురాలు అరుణ, తెలుగు అధ్యాపకురాలు శీలం ఇందిర, సుజాత, వీరన్న, అప్రోజ్, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ఓయూ పీజీసెట్‌లో తేజశ్రీకి 6వ ర్యాంక్..

కల్లూరు: కల్లూరు పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది పెద్దబోయిన రామ్‌నరసింహారావు కుమార్తె పెద్దబోయిన తేజశ్రీకి ఉస్మానియా యూనివర్శిటీ పీజీ సెట్‌లో మాస్టర్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (ఎంహెచ్ఆర్ఎమ్)లో 6వ ర్యాంక్ సాధించింది. నిజామ్ కళాశాల, హైదరాబాద్‌లో బీఏ సైకాలజీ చేస్తూ పీజీ సెట్‌లో 6వ ర్యాంక్ సాధించింది తేజశ్రీ. దీంతో ఆమెను స్థానికులు అభినందించారు.

జీజీవీలో సీటు సాధించిన విద్యార్థి..

ముదిగొండ: మండలంలోని వల్లబికి చెందిన వట్టికూటి అఖిల్‌గౌడ్ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బిలాస్‌పూర్ లోని గురు గసిదాస్ విశ్వవిద్యాలయంలో సీటు సాధించాడు. జెఈఈ మెయిన్స్‌లో 147908ర్యాంక్ సాధించి బిలాస్‌పూర్‌లోని జీజీవీ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించాడు. దీంతో గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు.

కొత్తపల్లి వంశీకి ఎంబీబీఎస్‌లో సీటు



కొత్తపల్లి వంశీ

కల్లూరు: కల్లూరు పట్టణం శాంతినగర్‌కు చెందిన కొత్తపల్లి వెంకటేశ్వర్లు కుమారుడు కొత్తపల్లి వంశీ తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు. వంశీ మెడికల్ కళాశాలలో సీటు సాధించడంతో ప్రజాప్రతినిధులు, నాయకులు, శాంతినగర్ వాసులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్తపల్లి వంశీ భవిష్యత్‌లో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

టేకులపల్లి వేణిశ్రీకి..



వేణిశ్రీ

పెనుబల్లి : పెనుబల్లి మండలం, టేకులపల్లి గ్రామానికి చెందిన సత్తుపల్లి ఆర్టీసీ డిపో కండెక్టర్ యర్దేశి నరసింహారావు కుమార్తె వేణిశ్రీ కొత్తగా ఖమ్మంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉచిత సీటు సాధించింది. పదో తరగతి వరకు వియంబంజర్‌లో రమేష్ స్కూల్‌లో, ఇంటర్మీడియట్ ఖమ్మంలోని న్యూవిజన్ కళాశాలలో చదివి 2023 నీట్ పరీక్షలో 506 మార్కులతో జాతీయ స్థాయిలో 1,02,427 ర్యాంక్ సాధించి ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలో ఉచిత మెడికల్ సీటు సాధించింది.

మెడికల్ కళాశాలలో రమ్యకు..

ముదిగొండ: మండలంలోని అయ్యగారిపల్లికి చెందిన నిరుపేద విద్యార్థిని కుక్కల రమ్య ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. నీట్‌లో 181666 ర్యాంకు సాధించింది. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించిన రమ్యను తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.